క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నల్లబెల్లి : మండలంలోని నారక్కపేటలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ వక్కల మల్లమ్మ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ విజయ, నాయకులు శ్రీనివాస్, రామారావు, నర్సయ్య, రాజశేఖర్, పైడి, ఈశ్వరమ్మ, కృష్ణమూర్తి, చంద్రశేఖర్, భిక్షపతి, వక్కల తిరుపతి పాల్గొన్నారు.

స్వయం పాలన దినోత్సవం



చెన్నారావుపేట : మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్‌లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, హెచ్ఎం గోదాదేవి, సరస్వతి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

చిరు ధాన్యాలతో ఆరోగ్యం



ఖానాపురం : చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సర్పంచ్ గొర్రె కవిత అన్నారు. ఈ మేరకు మండలంలోని అశోక్‌నగర్, అయోధ్యనగర్, ధర్మారావుపేట గ్రామాల్లో వేర్వేరుగా పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిరు ధాన్యాలపై శనివారం సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు చిరు ధాన్యాల వాడకాన్ని పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రమా, మాధవి, ఉపసర్పంచ్ లింగమూర్తి, అంగన్‌వాడీ టీచర్ జ్యోతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు



సంగెం : మండలంలోని ఎల్గూర్‌రంగంపేట చెరువు మత్తడి కం రోడ్‌కు సీసీ వేయడానికి రూ.2.80లక్షలు మంజూరైనట్లు జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని ఎల్గూర్‌రంగంపేట–ముమ్మడివరం గ్రామాల మధ్య గల మత్తడి కం రోడ్‌ను పంచాయతీరాజ్ ఎస్ఈ రఘువీరారెడ్డి, ఈఈ శంకరయ్య, డీఈ జ్ఞానేశ్వర్‌తో కలిసి సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణు, ఐబీ అధికారులు, నాయకులు ఇజ్జగిరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అభినందనలు

నర్సంపేట : నర్సంపేటలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు శనివారం ప్రకటించిన ఒలింపియాడ్ లెవల్–2 పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో వివిధ విభాగాల్లో రెండో, మూడో, ఐదో స్థానాలతో పాటు 32బంగారు పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ నవీన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒలింపియాడ్ పరీక్షల్లో 68మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఆర్ఐ రాంకీ, అకాడమిక్ కో ఆర్డినేటర్ మహేష్, విద్యార్థులను అభినందించారు.

మంత్రిని కలిసిన నాయకులు



వర్ధన్నపేట : వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ స్వామి రాయుడు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, మార్కెట్ పాలకవర్గ సభ్యుడు ఉస్మాన్, మార్కెట్ కార్యదర్శి పి.అశోక్ శనివారం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పూలబొకే అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్ధన్నపేట మార్కెట్ కమిటీకి సంబంధించి పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపించగా మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉత్సాహంగా ఇంగ్లిష్ ఫెస్ట్

నల్లబెల్లి : మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి హైస్కూల్‌లో శనివారం ఇంగ్లిష్ ఫెస్ట్ ఉత్సాహంగా సాగింది. ఇంగ్లిష్ భాష ప్రాముఖ్యత, ప్రయోజనాలను ప్రపంచానికి చాటిచెప్పేందుకు విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అబ్బురపరిచాయి. సర్పంచ్ నానబోయిన రాజారాం, నాగులగాని సలేంద్ర, ఏఎస్సై వెంకట్ రెడ్డి, మరియదాస్, మేరి ఉషారాణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

● ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నెక్కొండ : ఆత్మీయ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నెక్కొండ : అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తోందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని దీక్షకుంటలో శనివారం ఆ పార్టీ ఆత్మీయ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలతోపాటు నాయకులు, కార్యకర్తల కృషితో బీఆర్ఎస్ పార్టీ ఎదురులేని శక్తిగా ఎదిగిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. డీబీఎం 40, 48 కాల్వలతో ఊరు చెరువుల్లో నీరు నింపడంతో ఆయా ప్రాంతాల్లో పచ్చదనంతో కళకళాడుతోందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ఏ సమస్య వచ్చినా సీరియస్‌గా తీసుకొని పరిష్కరించడంలో మీ ఎమ్మెల్యేగా ముందున్నానని ఆయన ప్రస్తావించారు. గ్రామాల వారిగా క్లస్టర్ల బాధ్యులను నియమించి పార్టీని మరింత బలోపేతానికి కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతిపక్షాల ఆరోపణలను ఎప్పడికప్పుడు తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు హితబోధ చేశారు. ఈ సన్నాహక సమావేశంలో జెడ్పీటీసీ లావుడ్యా సరోజ, ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనాలను విజయవంతం చేయండి

చెన్నారావుపేట : మండలంలోని మూడు క్లస్టర్‌లలో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలకు కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు. ఎంపీపీ బాదావత్ విజేందర్, జెడ్పీటీసీ పత్తినాయక్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, మాజీ ఎంపీపీలు కేతిడి వీరారెడ్డి, జక్క అశోక్‌యాదవ్, మాజీ జెడ్పీటీసీ జున్నూతుల రాంరెడ్డి, తూటీ శ్రీనివాస్, చైర్మన్ మురహరి రవి, వైస్ చైర్మన్ చింతకింది వంశీ, బాల్నె వెంకన్నగౌడ్, కంది కృష్ణాచైతన్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

31నుంచి ఆత్మీయ సమ్మేళనాలు

గీసుకొండ : మండలంలో ఈ నెల 31నుంచి ఏప్రిల్ 4వరకు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలను పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరగోని రాజ్‌కుమార్, చల్లా వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కొమ్మాల స్టేజి సమీపం(దస్రుతండా)లోని రచన కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రతీ గ్రామం నుంచి మండల, గ్రామ పార్టీ, ఆయా అనుబంధ సంఘాల కమిటీల ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు. 31న బొడ్డుచింతలపెల్లి, గీసుకొండ, రాంపురం, మనుగొండ, చంద్రయ్యపల్లి, కొనాయమాకుల, అనంతారం గ్రామాల వారు, ఏప్రిల్ 1న వంచనగిరి, శాయంపేట, ఊకల్, మరియపురం, గంగదేవిపల్లి, మచ్చాపూర్, హర్జ్యాతండా, 4న ఆరెపల్లి, ఎలుకుర్తి, కొమ్మాల, సూర్యతండా, విశ్వనాధపురం, నందనాయక్ తండా , దస్రుతండా నాయకులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనాలని తెలిపారు.

'రాహుల్‌పై అనర్హత వేటు కుట్ర పూరితమే'



సమావేశంలో మాట్లాడుతున్న గోపాల్‌నాయక్



గీసుకొండ: గొర్రెకుంటలో..

రాయపర్తి : ప్రశ్నించే గొంతును నొక్కడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని అందులో భాగంగానే రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేశారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని వరంగల్ –ఖమ్మం జాతీయ రహదారిపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు ధర్నా, రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ మహమూద్, అఫ్రోజ్‌ఖాన్, శ్రీనివాస్, భగవాన్, కుంట రమేష్, మచ్చ రమేష్, తీగల సాయిలు, రామ్మూర్తి, కృష్ణారెడ్డి, మహేందర్ రెడ్డి, మచ్చ నీలయ్య, విజయ్, మారయ్య, కుంట రాజు, వెంకట్, మధు తదితరులు పాల్గొన్నారు.

అనర్హత పెద్ద కుట్ర..

గీసుకొండ : కాంగ్రెస్ నాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం వెనక బీజేపీ కుట్ర దాగి ఉందని 15వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలగొండ ప్రవీన్ అన్నారు. శనివారం గొర్రెకుంటలో గ్రేటర్ వరంగల్ 15, 16, 17 డివిజన్ల కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ నీతిమాలిన రాజకీయాలకు రాహుల్‌పై వేటు వేయడం పెద్ద నిదర్శనమని అన్నారు. ఇలాంటి చర్యలను దేశ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, బీజేపీకి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు దుపాకి సంతోష్‌కుమార్, ఐఎన్‌టీయూసీ నాయకులు దాసారపు సారయ్య, కాంగ్రెస్ నాయకులు ల్యాదల్ల అనందం, ఓ.రాజు, ఎల్లాపురం భరత్, మ్యాదరబోయిన వెంకటేష్, జన్ను రాజు, సాయికుమార్, రాకేశ్, వెంకన్న పాల్గొన్నారు.

రాహుల్‌పై అనర్హత సరికాదు

చెన్నారావుపేట : పార్లమెంట్ సమావేశాల్లో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయటం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం చేసిన తప్పులను ఎత్తిచూపితే అనర్హత వేటు వేస్తారా అని అన్నారు. దేశం కోసం, ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబమని, లలిత్‌మోదీ, నీరవ్‌మోదీ, నిషన్ మోదీ మెప్పు కోసమే రాహుల్ గాంధీపై వేటు వేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, సర్పంచ్ సిద్దెన రమేష్, భద్రునాయక్, బండి హరీష్, ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్, ధన్‌సింగ్, వీరన్ననాయక్, తదితరులు పాల్గొన్నారు.



రాయపర్తి: వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఆర్థికసాయం



గీసుకొండ : మండలంలోని ఎలుకుర్తిహవేలికి చెందిన లడే రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతడితో చదువుకున్న టెన్త్ 2004–05 బ్యాచ్ మిత్రులు శనివారం రూ.16,100 నగదును కుటుంబ సభ్యులకు అందించారు. బాల్యమిత్రులు వాడికారి తిరుపతి, గాదం పవన్, నాగరాజు, తుమ్మనపెల్లి సురేశ్, బోయిని స్వామి, ఒద్యారపు శంకర్, ఐలోని అభిషేక్, వనపర్తి రాజేంద్రప్రసాద్, మటికె నాగరాజు, కామగోని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

సామగ్రి అందజేత

చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సూరిపల్లి గ్రామానికి చెందిన పల్లెపోతుల లక్ష్మీనర్సయ్య రూ.15 వేల విలువ చేసే సామగ్రిని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సేవ చేయాలనే సంకల్పంతోనే ప్రతీఏటా పాఠశాలల్లో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఫ్లోరెన్స్, ఉమారాణి, పిన్నింటి బాలాజిరావు, సంతోష్‌కుమార్, రవికుమార్, సీహెచ్ మాధవి, ఉదయ్‌కుమార్, మురళి, రవిందర్, కృష్ణా, మోహన్‌రావు, చింతకింది ఇందిర, జాహెద్ తదితరులు పాల్గొన్నారు.

అంగడి వేలం ఖరారు

రాయపర్తి : ప్రతీ గురువారం జరిగే అంగడి(సంత) వేలం పాటను మండలకేంద్రంలోని గ్రామపంచాయతీలో శనివారం నిర్వహించారు. వేలంలో 18 మంది పాల్గొనగా చిన్నాల భద్రాద్రి రూ.3లక్షల 15వేలకు కాంట్రాక్ట్‌ను దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీఓ తుల రామ్మోహన్, సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్, పంచాయతీ కార్యదర్శి గుగులోత్ అశోక్, కారోబార్ రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలి

సంగెం : మండలంలోని కుంటపల్లి గ్రామంలోని అన్ని వాడల్లో సీసీ రోడ్ల నిర్మాణం, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఎంసీపీఐ(యూ)మండల కార్యదర్శి ఇస్మాయిల్ కోరారు. శనివారం కుంటపల్లి కార్యదర్శి వాజీద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ జాబ్‌కార్డులు లేనివారికి కార్డులు అందించాలని, పనులు చేసిన కూలీలకు వెంటనే డబ్బులు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో రాంచందర్, రౌతు శ్రీనివాస్, స్వరూప, రమ, రేణుక, రాజు, రవి, రాజేందర్, సాంబయ్య పాల్గొన్నారు.

పంట నష్టంపై సర్వే

దుగ్గొండి : మండలంలోని చలపర్తి, తిమ్మంపేట గ్రామాలలో వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను శనివారం వ్యవసాయ అధికారులు పరిశీలించారు. మొక్కజొన్న పంట నష్టపోయిన రైతుల వివరాలు నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో ఏఓ దయాకర్, ఏఈఓలు హనుమంతు, మధు, రాజేష్, విశ్వశాంతి, సర్పంచ్‌లు ముదరకోల శారద, మోడెం విద్యాసాగర్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం

రాయపర్తి : ఆధార్ నమోదు కేంద్రాన్ని వినియోగించుకోవాలని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి కోరారు. శనివారం మండలంలోని తిర్మలాయపల్లిలో ఆధార్ నమోదు సెంటర్‌ను ప్రారంభించారు. ఆధార్ నిబంధనలను కేంద్రం తాజాగా సవరించినందున ప్రతీ వ్యక్తి తమ వ్యక్తిగత వివరాలను 10ఏళ్లకోసారి అప్‌డేట్ చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్, దోకుడు దేవేందర్, దొంతరబోయిన యాదగిరి, పశపాక కుమారస్వామి, వేమన్, సోమేందర్, రంజిత్,కుమార్, యాకయ్య పాల్గొన్నారు.

ఎన్నిక

గీసుకొండ : వరంగల్ బార్ అసోసియేషన్ ఈసీ మెంబర్‌గా మండలంలోని శాయంపేటహవేలికి చెందిన అడ్వొకేట్ కొంగర పూర్ణచందర్ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



లోహితలో అవగాహన కల్పిస్తున్న సఖి కౌన్సిలర్లు

సంగెం : మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకుని తమ సమస్యలు పరిష్కరించుకుని రక్షణ పొందాలని సఖి కేంద్రం సోషల్ కౌన్సిలర్ నూర్జహాన్, నిర్మలాదేవి అన్నారు. శనివారం మండలంలోని రామచంద్రాపురం అంగన్‌వాడీ కేంద్రంలో, లోహిత ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోషణ పక్షోత్సవంలో భాగంగా అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాలికల, మహిళల రక్షణ చట్టాలు, పోక్సో, బాల్య వివాహ నిషేధిత చట్టాలపై అవగాహన కల్పించారు. సఖి కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను వివరించి ఆపద సమయంలో 181, 1098, డయల్–100, 0870–2935014 నంబర్లకు ఫోన్ చేసి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కవిత, రమాదేవి, సులోచన, వినోద, విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య



బడిబాటలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

సంగెం : ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య లభిస్తోందని సర్పంచ్ పోతుల ప్రభాకర్ అన్నారు. శనివారం మండలంలోని ఎల్గూర్‌రంగంపేటలో ఇంటింటికి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలందరికి ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని కోరుతూ అవగాహన కల్పించారు. మన ఊరు–మన బడి పథకంలో బడులకు కొత్తరూపును తీసుకొచ్చారని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు అంతం రాజు, జనగాం శ్రీనివాస్, బండెల రమేష్‌బాబు, బోనాల భగత్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

31న కలెక్టరేట్ ముట్టడి



సమావేశంలో మాట్లాడుతున్న మంద కుమార్

నర్సంపేట : ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల31న తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మంద కుమార్‌మాదిగ పిలుపునిచ్చారు. ఈ మేరకు పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో శనివారం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కల్లెపల్లి ప్రణయ్‌దీప్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ఇటీవల కర్ణాటక ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదించి పార్లమెంటుకు పంపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తడుగుల విజయ్, కట్ల రాజశేఖర్, బోయిని నారాయణ, మునిగే యాకుబ్, గుండేటి వీరేశం, కుల్కనూరు నిరంజన్, శ్రీకాంత్, మాతంగి బాబు, కత్తి రాములు, దామర సుధాకర్ ఉన్నారు.

వాటర్ కూలర్ బహూకరణ



కూలర్‌ను ప్రారంభిస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

దుగ్గొండి : మండలంలోని తొగర్రాయి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వేసవి దాహం తీర్చడానికి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం వాటర్ కూలర్‌ను బహూకరించారు. నేలంటి మౌనిక–ప్రవీణ్‌ల కుమారుడు విహాన్‌తేజ, రాపర్తి శ్రావణి–ఫణీందర్‌ల కూతురు శ్రీనికల పుట్టిన రోజు సందర్భంగా రూ.30వేల విలువగల వాటర్ కూలర్‌ను అందించారు. ఈమేరకు వాటర్ కూలర్‌ను రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ రామగిరి రవీందర్ ప్రారంభించారు. హెచ్ఎం వడ్డెపల్లి పద్మశ్రీ, అనంతుల కుమారస్వామి, మద్దాల జ్యోతి, పరుపాటి సుధాకర్‌రెడ్డి, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, కిరణ్, సారయ్య, రఘు, శ్రీనివాస్, వీరస్వామి, రమాదేవి, నీరజ, తిరుపతి, సుశీల, గుర్మిత్‌కౌర్ పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



కుమారస్వామి (ఫైల్)

దుగ్గొండి : మానసిక స్థితి సరిగా లేక ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని జాఫర్‌పల్లిలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మంచాల కుమారస్వామి(55) కొంతకాలంగా మానసిక స్థితి సరిగా లేక ఇబ్బంది పడుతున్నాడు. ఇదే క్రమంలో శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఉరి వేసుకున్నాడు. సాయంత్రం ఇంటికి వచ్చిన భార్య రమ, కుమారుడు సురేష్‌లకు ఉరివేసుకుని కనిపించాడు. వెంటనే కిందికి దింపగా అప్పటికే మృతి చెందాడు. మృతుని కుమారుడు సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు.

బాలుడిని ఢీకొన్న కారు

వర్ధన్నపేట : అదుపుతప్పి కారు ఢీకొనడంతో బాలుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని నీలగిరి స్వామి తండా వరంగల్–ఖమ్మం రహదారిపై చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఖమ్మం నుంచి వరంగల్ వైపునకు వేగంగా వెళ్తున్న కారు జాతీయరహదారి నీలగిరి స్వామి తండా వద్దకు చేరుకున్న క్రమంలో అదుపుతప్పి బానోత్ ప్రణయ్ అనే బాలుడిని బలంగా ఢీకొట్టింది. దీంతో బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. వైద్యం కోసం వరంగల్‌కు తరలించారు. బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

పేపర్ లీకేజీ.. సీబీఐకి అప్పగించాలి



వినతిపత్రం అందజేస్తున్న బీఎస్పీ నాయకులు

నర్సంపేట : టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ ఘటనపై సీబీఐతో విచారణ చేయించాలని బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు ద్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద శనివారం రాస్తారోకో నిర్వహించి అనంతరం ఆర్డీఓ కార్యాలయ అధికారి, తహసీల్దార్ రామ్మూర్తికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాసాని రమేష్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుర్రి సాగర్, మండల నాయకులు తడుగుల శ్రీకాంత్, పట్టణ నాయకులు తప్పెట్ల వినయ్, ఎడ్ల శశికుమార్, చిలువేరు రాకేష్, సాదువుల భరత్, శనిగరపు జీవన్, బొట్ల అభినాష్, తదితరులు పాల్గొన్నారు.

వీఓ కార్యాలయానికి తాళం

దుగ్గొండి : మండలంలోని మందపల్లి గ్రామ డ్వాక్రా స్వయం సహాయక సంఘాల గ్రామ సమాఖ్య కార్యాలయానికి వేసిన తాళం తీయించాలని మహిళలు శనివారం డిమాండ్ చేశారు. స్థానికంగా జరిగిన సమావేశంలో వివిధ చిన్న సంఘాల మహిళలు మాట్లాడారు. సంఘాల్లో జరిగిన అవకతవకలపై ఆడిట్ జరిపి పారదర్శకత నిరూపించకుండా.. అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారన్నారు. సంఘాల ఆడిట్ పూర్తి కాగా స్త్రీనిధి లావాదేవీల ఆడిట్ పూర్తి కాలేదన్నారు. స్త్రీనిధి ఆడిట్ కోసం రికార్డుల కోసం ప్రయత్నించగా గ్రామ వీఏఓ మరో తాళం వేశారని అయినా అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఐకేపీ అధికారులు తాళాలు తీయించి ఆడిట్ పూర్తి అయ్యేలా చూడాలని కోరుతున్నారు.

వేసిన తాళం వేసినట్టే..

● రైతులకు ఉపయోగపడని రైతు వేదికలు
● అందుబాటులో ఉండని ఏఈఓలు
● నామ మాత్రంగా రైతుబంధు కమిటీలు



ఈ ఫొటోలో కనబడుతున్న భవనం దుగ్గొండి మండలం మందపల్లి గ్రామంలో నిర్మించిన రైతు వేదిక. ప్రభుత్వం రూ. 25లక్షలు ఖర్చు చేసి రెండేళ్ల క్రితమే నిర్మాణం పూర్తయింది. భవనం పూర్తి అయింది కానీ నేటి వరకు వేసిన తాళం తీయలేదు. సరికదా వేదిక చుట్టూ దళిత రైతులు పంటలను సాగు చేసుకుంటున్నారు. అక్కడి వెళ్లాలంటే కనీసం దారిలేదు. అధికారులు పట్టించుకోవడం లేదు.

దుగ్గొండి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు వేదికలు నిర్మించి రెండేళ్లు గడుస్తోంది. వేదికలలో ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలను అందుకోవడం లేదు.. ఫలితంగా అవి రైతులకు ఉపయోగపడటం లేదు. నిత్యం తాళాలే దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వం 5వేల హెక్టార్‌లకు ఒక రైతు వేదిక చొప్పున జిల్లా వ్యాప్తంగా 139 రైతు వేదికలను నిర్మించింది. వేదికలలో నిత్యం ఏఈఓలు అందుబాటులో ఉండి రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాలి. రైతులకు భూసార పరీక్షలు చేసి ఫలితాలు అందించాలి. ప్రతి నెలా వివిధ పంటలపై వేదిక పరిధిలోని రైతులకు శిక్షణ శిబిరాలు నిర్వహించాలి. అయితే ఏ ఒక్క వేదికలోనూ ఏఈఓలు అందుబాటులో ఉండటం లేదని రైతుల వాపోతున్నారు. గ్రామాల పరిధిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతుబంధు కమిటీలకు సైతం ఎలాంటి ఆదేశాలు లేకపోవడంతో వారు నిమిత్త మాత్రులుగా మిగిలిపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతు వేదికలను ఉపయోగంలోకి తెచ్చి అధికారులను అందుబాటులో ఉండే విధంగా చూడాలని పలువురు రైతులు కోరుతున్నారు.



మల్లంపల్లిలో నిరుపయోగంగా రైతు వేదిక

ఉన్నతాధికారులకు వివరించాం..



మండల పరిధిలో నాలుగు రైతు వేదికలు నిర్మాణమయ్యాయి. మందపల్లి రైతు వేదిక భవనం వద్ద స్థానికంగా ఉన్న దళిత రైతులు అడ్డు చెబుతున్నారు. ఫలితంగా ఉపయోగంలోకి తేలేక పోతున్నాం. సమస్యను జిల్లా ఉన్నతాధికారులు నివేదించాం.

\- చిలువేరు దయాకర్, ఏఓ దుగ్గొండి

బాధిత కుటుంబాలకు పరామర్శ

నర్సంపేట : పట్టణంలోని 11వ వార్డుకు చెందిన వేల్పుల ఇస్తారమ్మ శుక్రవారం రాత్రి మృతి చెందారు. కాగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుమారులు వేల్పుల సాంబయ్య, కన్నయ్య, సారంగం, శ్రీనివాస్‌లను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, గ్రంథాలయ డైరెక్టర్ రాజేశ్వర్, నాయకులు కొంరయ్య, వార్డు అధ్యక్షుడు శివకోటి, దోర్నాల శ్రీధర్, బైకన్ రాజు, సంగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు బొజ్జ విజయ్ తండ్రి బొజ్జ నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. నర్సయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, సర్పంచ్ కుండె మల్లయ్య, రాంరెడ్డి, మహేందర్‌రెడ్డి, హంస విజయరామరాజు, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ రూరల్ :
9951602875 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
పి.చంద్రశేఖర్ (A.C.O): 8074606274